విశాలమైన బెడ్‌రూమ్ ఆ రూమ్ రివాల్వింగ్ బెడ్, ఆ పక్కన ఆర్ట్స్ రూమ్, లైబ్రెరీ, డ్రాయింగ్ రూమ్......మహంత అభిరుచి అనుగుణంగా, ఫ్రెంచి, ఆర్చిటెక్స్ డిజైన్ చేసిన గోల్డెన్ రూమ్స్ అవి.

ఇరాక్, ఇరాన్ యుద్ధ సమయంలో-

జార్జిబుష్ ప్రెసిడెంట్‌గా వున్న అమెరికన్ ప్రభుత్వానికి ఆయుధాల సరఫర విషయంలో, మహంత పెద్ద ఎగ్రిమెంట్‌ను కుదుర్చుకున్నాడు.

ప్రతి దేశంలోనూ తనకు నమ్మకస్తుడైన వ్యక్తిని బిజినెస్ ఏజెంటుగా నియమించడం, ఆ ఏజెంట్ ద్వారా తన బిజినెస్ డీల్ చెయ్యడం మహంత టెక్నిక్స్‌లో ఒకటి.

ప్రస్తుతం మహంత డ్రాయింగ్ రూమ్‌లో అతనికి ఎదురుగా వున్న వ్యక్తి సురేంద్రరాయ్ మహంత అమెరికన్ బిజినెస్ ఏజెంట్.

"లేవిన్ సన్ ఈ విషయంలో మనకు బాగా వుపయోపడ్డాడు........" సంతోషంగా అన్నాడు సురేంద్రరాయ్

లేనిన్ అనే అమెరికన్‌నియు.ఎస్. సెనేట్ కమిటీలో చేర్పించినవాడు మహంత. అతనికి మాత్రమే తెలిసిన సీక్రెట్ అది.

అదే సమయంలో రాబర్ట్‌మర్చంట్ ఫోర్బ్స్ కొత్త సంచికనుటేబుల్ మీద పెట్టి వెళ్ళిపోయాడు

ఫోర్బ్స్ పత్రిక ఏటా ప్రపంచ ప్రఖ్యాత ధనవంతుల లిస్టును, వారి ఆస్తుల వివరాలను, ఇంటర్వ్యూతో ప్రచురిస్తుంది.

ఈ ఏడాది మహంత ఫోటో ఫోర్బ్స్ పత్రిక ప్రత్యేక ముఖ చిత్రంతో వచ్చింది.

రెండేళ్ళ క్రితం అమెరికన్ ఇండస్ట్రియిలిస్టు గోర్డెన్ పీటర్ గెట్టీ, ఆ తరువాత సామ్‌మూరే,ఈ ఏడాది మహంత

వరల్డ్ రిచ్చెస్ట్‌ని గుర్తించడానికి ముందు అయావ్యక్తుల 'పర్సనల్ వెల్త్'ని మాత్రమే లెక్కలోకి తీసుకుంటారు. కుటుంబ ఆస్థిని (ఫ్యామిలీ వెల్త్) లెక్కలోకి తీసుకుంటారు. కుటుంబ (ఫ్యామిలీ వెల్త్) లెక్కలోకి తీసుకోరు

జాతీయ ఆస్థి, వ్యక్తిగత ఆస్తులకు సంబంధించి ప్రపంచ ప్రఖ్యాత ధనవంతుడు బ్రూనై సుల్తాన్ దేశంలో అయిల్ రెవిన్యూ ద్వారా వచ్చే ఆదాయం మూడు బిలియన్లు అమెరికన్ డాలర్లు కాగా, ఆయన నివాసం వుంటే ప్యాలెస్ విలువ మూడు వందల మిలియన్ అమెరికన్ డాలర్లు అయిల్ రెవెన్యూ దేశానిది కాగా, ప్యాలెస్ వ్యక్తిగతమైన ఆస్థి అలాగే సుల్తాన్ వార్షిక వ్యయం కూడా. ఈ లెక్కల ఆధారంగానే బ్రూనై సుల్తాన్‌ను ప్రపంచ ధనవంతులలో మొట్టమొదటి వాడుగా గుర్తిస్తున్నారు.

అలాగే ప్రపంచంలో ఖషోగీ వార్షిక వ్యక్తిగత వ్యయం 120 మిలియన్ల అమెరికన్ డాలర్లు

అలాగే మహంత.

ఫోర్స్ పత్రికకు తనిచ్చిన ఇంటర్వ్యూను చదువుకుంటూ నవ్వుకున్నాడు మహంత.

ఇన్ని ఆస్తుల్ని మీరెలా సంపాదించారన్న ప్రశ్నకు అతను ఇచ్చిన జవాబు

"నా అదృష్టానికి కారణం కాలం. అదృష్టం ఆ రెంటినీ నేను నమ్ముతాను"

ఆ జవాబు చదవగానే మహంతకు దేశ్‌ముఖ్ గుర్తొచ్చాడు. దేశ్‌ముఖ్‌తో తను చేసిన సవాల్ గొర్తొచ్చింది.

ఒక్క క్షణం ఆలోచనలో పడ్డాడు మహంత.

అదే సమయంలో అతనికి ఎదురుగా కూర్చున్న సురేంద్రరాయ్ ఫోర్బ్స్ పత్రికను తిరగేస్తూ ఒకచోట ఆగిపోయాడు.

"నీ సమ్రాజ్యానికి కాబోయే వారసుడు సిద్ధార్థ నీ ఏ కైక కొడుకు సిద్ధార్థ అతిరహస్యంగా పెంచబడుతున్నాడని......సరైన సమయం చూసి అతన్ని వారసుడిగా ప్రకటిస్తానని చెప్పడం బాగానే వుంది కానీ........."

మహంతతో విభేదించడానికి సాహసించే వ్యక్తుల్లో సేరేంద్రరాయ్ ఒకడు అతని విమర్శల్ని అంత తేలిగ్గా తీసి పారవేయలేడు మహంత.

"సిద్ధార్థను నువ్వు జైల్లో పెంచుతున్నావన్న విషయం ఎప్పుడైనా గమనించావా?" సూటిగా అడిగాడు సురేంద్రరాయ్.

ఆ మాటకు చిన్నగా నవ్వాడు మహంత-

"అది జైలని నువ్వను కుంటున్నావు నేననుకోవడంలేదు" ఆమాటకు పెద్దగా నవ్వాడు సురేంద్రరాయ్-

"ఇరవై నాలుగు గంటలా నిర్భంధంలో గడుపుతున్న వ్య క్తి జైల్లోనే వున్నట్టు లెఖ్ఖ"

"సింహాల్ని ఢీకోనాలని కోరుకునే మనిషి దట్టమైన అడవిలోనే బ్రతకాలి.......కత్తియుద్ధం నేర్చుకోవాలనుకున్నప్పుడు కేరళ వెళ్ళాలి. మల్లయుద్ధం నేర్చుకోవాలనుకుంటే ఆంధ్రప్రదేశ్ వెళ్ళాలి.........కంప్యూటర్ గురించి నేర్చుకోవాలనుకుంటే జపాన్ వెళ్ళాలి ఒక మనిషి డిసిప్లెన్ గురించి తెల్సుకోవాలనుకున్నా, నేర్చుకోవాలనుకున్నా ప్రపంచంలో ఎక్కడా వీసమెత్తు ప్రదేశం లేదు అందుకే-

సిద్ధార్థను క్రమశిక్షణాయుతమైన వ్య క్తిగా తయారు చేస్తున్నాను. ఇట్స్ మై ఎక్స్‌పరిమెంట్.

నాకు వేలకు వేలకోట్లు ఆస్తులున్నాయి, నావారసుడు క్రమశిక్షణతో అన్ని విషయాలు నేర్చుకోకపోతే నా ఎంపైర్ ఏమయిపోతుంది.........?

"దృష్టిలో నువ్వు రైట్ కానీ........నా అరవై ఏళ్ళ అనుభవం దృష్టిలో చెప్తున్నాను-

విశాలమైన బిల్డింగ్......అద్భుతమైన సౌకర్యాలు............విజిటింగ్స్ ప్రొఫెసర్స్, బిజినెస్ క్లాసెస్, కంప్యూటర్ సిస్టమ్స్, ట్వంటీఫోర్ అవర్స్ విజిలెన్స్, సిద్ధార్థకు నువ్విచ్చినవి ఇవ్వే.....

జీవితాన్ని గురించి ఒక్కసారి నువ్వు ఆలోచించు........ఏ అనుభవంనీకు క్రమశిక్షణ నిచ్చింది? ఏ క్రమశిక్షణ నీకు అనుభవాన్నిచ్చింది? క్రమశిక్షణకు గానీ, అనుభవానికి గానీ మనిషి ముఖ్యం, మానవ ప్రపంచం ముఖ్యం కాదా....." సురేంద్రరాయ్ సూటిగా వేసిన ప్రశ్నకు వెంటనే సమాధానం చెప్పలేకపోయాడు మహంత.

"నీ శత్రువుల నుంచి తప్పించడానికి నువ్వు సిద్ధార్థను క్రమశిక్షణ పేరుతో రహస్యంగా దాచావని నేనంటే........?" మరో ప్రశ్న వేశాడు సురేంద్రరాయ్.

"శత్రువులకు నేను భయపడడమా" నవ్వాడు మహంత.

"మరి......! ఒకడికి కోటి రూపాయిల్నిచ్చి అడివిలో కూర్చోపెట్టు. అలాగే మనిషి కాలేడు ఎందువల్లనో తెలుసా.........తన దగ్గరున్న అనుభవాన్ని తనకు గానీ, ఎదుటి వాడికి గానీ వుపయోగపడేటట్లు చేసుకున్న వాడే మనిషి."

"అవును" కొంచెం మెత్తబడ్డాడు మహంత.

"మనిషి రాటుదేలేది మానవ సమాజం వలం మాత్రమే. అందుకు పుస్తకాలు, క్రమశిక్షణ తోడ్పడే అంశాలు మాత్రమే నువ్వు సిద్ధార్థకు యింతవరకూ యిస్తున్నది కోటి రూపాయలతో పోల్చగలిగే క్రమశిక్షణ మాత్రమే......... అనుభవం కాదు ఆ అనుభవాన్ని నువ్వు యివ్వాలనుకుంటే ఆ జైల్లోంచి సిద్ధార్థ బయటపడాలి........లోకం గురించి తెలుసుకోవాలి. కాదంటావా?"

కాదనలేదు అవుననలేదు మహంత.

ఆలోచిస్తున్నాడతను

బిజినెస్ ప్రపంచాన్ని నాలుగువైపుల నుంచీ చూడగలిగే తను, తన కొడుకు సిద్ధార్థను ఒక వైపునుంచే ఎందుకు చూస్తున్నాడు? ఎప్పుడూ మహంత ఆలోచనల్లోకి ప్రశ్న అది.

అయితే ఇప్పుడేం చెయ్యమంటావ్? అని అడగలేదతను. ప్రపంచములో గొప్ప ఇండస్ట్రియలిస్టుల కొడుకులందరూ వరసగా జ్ఞాపకం వచ్చారతనికి.

ఎవర్నీ ఎవరూ చీకటి ఏకాంత ప్రపంచలో పెంచలేదు. వెంటనే ఇద్దరు వ్యక్తులు చటుక్కున
గుర్తుకొచ్చారతనికి

నెహ్రూ, భుట్టూ, ఇందిరాగాంధీని, బెనజీర్‌ని, ఇద్దరూ తండ్రులూ తమ వెనకే ప్రపంచం చుట్టూ తిప్పారు.

గొప్ప రాజకీయనాయకులుగా తీర్చిదిద్దారు.

ఓ బ్రాయ్ బిక్కీ ఓబ్రాయ్, టాటా-రతన్‌టాటా, బిర్లా-ఆదిత్యబిర్లా ధీరుభాయ్ అంబానీ, అనిల్ అంబానీ, ముఖేష్ అంబానీ.

పచార్లు చేస్తున్న మహంత, టెలిఫోన్  వైపు నడిచాడు.

సురేంద్రరాయ్ తన మనసులోనే నవ్వుకున్నాడు.  ఆ నవ్వును మహంత చూడలేదు.  ఆ నవ్వును విశ్లేషించగలిగే ఏకైక వ్యక్తి ఒకడు మాత్రమే.

అదే సమయంలో.......

రాబర్ట్ మర్చంట్ లోనికి ప్రవేశించడం, తన చేతిలోని వీడియో కేసెట్‌ని మహంతకు అందజేసి......

"స్పెషల్ మేసేజ్ ఫ్రమ్ అనంతమూర్తి ముస్సోరి" చెప్పి తప్పుకున్నాడు.

ముస్సోరి నుంచి వచ్చిన ఆ కేసెట్‌ని వి.సి.ఆర్.లో ఇన్‌సట్ చేసి ఆన్‌చేశాడు మహంత స్వయంగా.

సిద్ధార్థ గురించి అనంతమూర్తి పంపిన సీక్రెట్ మెసేజ్ అది.   సురేంద్రరాయ్ తనతో ఏం చెప్పాడో, తను ఏ విషయం గురించి సీరియస్‌గా ఆలోచిస్తున్నాడో అదే విషయం తన మాటల్లో చెప్పాడు అనంత మూర్తి మహంత అనుమతిస్తే తనేం చేయదలచుకున్నాడో చెప్పాడు.

కేసెట్‌ను ఆఫ్ చేసి సేరేంద్రరాయ్ వైపు చూశాడు మహంత మరేమాత్రం ఆలస్యం చెయ్యలేదతను. రాబర్ట్ మర్చంట్‌ను పిచ్చి స్పెషల్ మెసేజ్‌ను డిక్టేట్ చెయ్యడం ప్రారంభించాడు.

మెసేజ్ తీసుకుంటున్న రాబర్ట్ మర్చంట్  సిద్ధార్థ విషయంలో అకస్మాత్తుగా మహంత యిన్ని సడలింపులు ఎందుకు చేస్తున్నాడో అర్థంకా బుర్ర గోక్కున్నాడు.

గ్రేట్ ఇండస్ట్రియలిస్ట్ మహంతకు తనో ట్రాప్‌లో ఇరుక్కున్నానన్న విషయం తెలీదు. అప్పటికే ఆ మెసేజ్ ముస్సోరిలోని అనంత మూర్తికి చేరడానికి, న్యూయార్క్‌లోని ఒలింపిక్ అపార్ట్‌మెంటు నుంచి బయటికెళ్ళిపోయింది.

* * * * * * * * *

ముస్సోరి.......

యంగ్ ప్యాలెస్‌లో వంటరిగా కూర్చున్నాడు సిద్ధార్థ అతనా సమయంలో ఎర్ర చందనపు బొమ్మలా మెరుస్తున్నాడు.

రోజంతా గదిలో గడిపిన అతనికి ఏం తోచడంలేదు.  తనకు తెలీకుండా మనసులో జరుగుతున్న మార్పు, పెరుగుతున్న వుద్వేగం.......

గార్డెన్ రఘువీర్‌ను చూసినప్పటి నుంచీ తెలీని భావోద్వేగంతో సతమతమైపోతున్నాడతను రఘువీర్ అతనికలా కన్పించడానికి ప్రధాన కారాణం అతనొక రక్తమాంసాలున్న మనిషిలా కన్పించడమే. తనొక గాజుకుప్పెలో వేసిన మిణుగురుపురుగు. అతని ఆలోచనల్లోకొచ్చిన ఆ భావం అలా అలా పెరుగుతోంది.

నాకక్ఖర్లేదని చెప్పేస్తే?

మామూలు మనిషిలా బతుకుతానని, బతకనివ్వమని అడిగితే? ఒప్పుకుంటాడా తండ్రి?.

"జీవితమంతా సంతోషాన్నిచ్చే ఆస్తి, అంతస్తు కావాలనుకుంటే ఈ ఎంపైర్‌ని నీకప్పగిస్తాను.........ఆ ఎంపైర్‌ని నీకిచ్చేముందు నువ్వు అందుకు అర్హుడివో, కానో తేల్చాల్సిన అవసరం నాకుంది. నిన్ను అన్ని రకాలుగా టెస్ట్ చేయాల్సిన అవసరం నాకుంది ఆ పరీక్ష ల్లో నువ్వు నెగ్గినప్పుడే నేను నా మేథస్సుతో నిర్మించిన యీ బిలియనీర్ ఎస్టేట్ నీ స్వంతమవుతుంది" తండ్రి మహంత హెచ్చరించిన హెచ్చరిక గుర్తుకొచ్చింది.

ఎందుకీ టెస్ట్‌లు? ఎందుకీ వంటరితనం? చికాగ్గా రూమ్‌లోనుంచి బయటికొస్తున్న సిద్ధార్థ.....

గబగబా తనవైపు వస్తున్న అనంతమూర్తిని చూసి ఆగాడు.

"మిస్టర్ సిద్ధార్థ! గుడ్‌న్యూస్ ఫర్ యూ."

ఎవడో ఇంకో కొత్త ప్రొఫెసర్‌ని తండ్రి పంపిస్తున్నాడేమో?

"నీకు స్వేచ్ఛ లభించింది, మీడాడీ మహంత పంపించిన మెసేజ్ చదువుతాను విను."

చదవడం ప్రారంభించాడు అనంతమూర్తి.

"మిస్టర్ అనంతమూర్తీ! బెస్ట్ విషెస్..........

సిద్ధార్థ రోటీన్ ప్రోగ్రామ్‌లో చిన్న మార్పు చెయ్యడానికి చీఫ్ సంకల్పించారు.

ఒకటి.......ప్రతిరోజూ మూడు గంటలసేపు సిద్ధార్థ ముస్సోరీ పరిసర ప్రాంతాల్లో వాహ్యాళికి వెళ్ళడం.

రెండు ....... ప్రతి ఆదివారంనాడు పూర్తిగా సిద్ధార్థ తనకి నచ్చినచోట పన్నెండు గంటలు గడిపి రావటం."

ఆ మెసేజ్‌ను గబుక్కున తన చేతుల్లోకి లాక్కుని చదువుకున్నాడతను తన తండ్రి దగ్గర్నించి యిలాంటి మేసేజ్ వస్తుందని కలలోకూడా వూహించలేదతను.

"వెంటనే ఇంప్లిమెంట్ చేస్తారా దీనిని?" ఆనందంగా అడిగాడతను.

"ఎస్......ఇమ్మీడియట్లీ" హుషురుగా అన్నాడు అనంతమూర్తి.

"అయితే.....రేపట్నించి......"

"కాదు ఎల్లుండునుంచి."

అదిమానవుడు మొట్టమొదటిసారి వెలుతురుని చూసినట్టుగా వుంది సిద్ధార్థకు.

"డే ఆఫ్టర్ టుమారో ఇజ్ సండే" చిన్నపిల్లాడిలా అరుచుకుంటూ లోనికెళ్ళిపోయాడతను.

నవ్వుకుంటూ బయటికొచ్చేశాదు అనంతమూర్తి. మహంత నుంచి వచ్చిన యింకో మెసేజ్‌ని జేబులోంచి తీసి చూస్తున్నాడు.

మిస్టర్ అనంతమూర్తీ!

ప్రతిరోజూ బయటికెళ్ళే సిద్ధార్థకు సెక్యూరిటీ పకడ్బందీగా జరగాలి.  కానీ ఆ విషయం అతనికి తెలియడానికి వీల్లేదు.

అతనిలో జరిగే మానసికమైన మార్పుల్ని ఎప్పటికప్పుడూ విశ్లేషిస్తూ హెడ్ ఆఫీసుకు మెసేజ్‌ని పంపాలి.

ఆ మెసేజ్ పేపర్‌ని అటూ ఇటూ చూసి, దాన్ని చిన్న చిన్న ముక్కలుగా చింపి డస్ట్‌బిన్‌లో పడేశారు అనంతమూర్తి గబగబానడిచి తన పర్సనల్ రూమ్‌లోకెళ్ళాడు. తలుపులన్నీ వేసేసుకుని ఆ సమయంలో  ఆ గదిలోకి ఎవరూ రారాని నిర్ధారించుకుని టెలీఫోన్ తీసుకున్నాడు.

ఎస్.టి.డి. కోడ్ 022 ప్రెస్ చేశాడు.  తర్వాత తనకు కావలసిన నెంబరుని డయల్ చేశాడు.

సిద్ధార్థ రెగ్యులర్ ప్రోగ్రామ్‌లో మార్పు జరిగిందన్న విషయం అనంతమూర్తి ద్వారా తెలుసుకున్న బొంబాయిలోని ఆ వ్యక్తి........

“గుడ్! ప్రొసీడ్ మై  ఫ్రెండ్! నీ పర్సనల్ బ్యాంక్ ఎకౌంట్‌లోకి ఇవాళే మరో పది లక్షలు జమ చేస్తున్నాను” చెప్పి ఫోన్ పెట్టేశాడు ఆ బొంబాయిలోని వ్యక్తి.

ఇంకో ఇరవయ్ నాలుగ్గంటల్లో శనివారం ఆదివారంగా మారుతుంది.

ఆ ఆదివారం కోసం ఎదురుచూస్తున్నాడు సిద్ధార్థ.

*     *     *     *     *     *     *     *     *

ఏ.సి.సూట్లో నిశ్శబ్దం చుక్కలు చుక్కలుగా రాలుతోంది

“రెండు గంటల క్రితం జరిగిన సంఘటన గురించే నువ్వాలోచిస్తున్నావ్.  ఇక్కడకొచ్చాక అరగంట క్రితం జరిగిన సంఘటన గురించి నువ్వాలోచించడంలేదు కదూ?” పర్సనల్ రూమ్‌లో ఎవరితోనో  ఫోన్‌లో మాట్లాడి వస్తూ అడిగాడు దేశ్‌ముఖ్.

“అరగంట క్రితం జరిగింది?” అయోమయంగా ప్రశ్నించింది నిశాంత.

“అదే అనుభవానికి, వాస్తవానికి తేడా, స్లమ్ ఏరియాలోకి నువ్వెళ్ళడం ఒక టెస్ట్. అలాగే నారాయణదత్ కేసు.... అది కూడా ఒక టెస్టే నవ్వుతూ అన్నాడు ఆయన.

“నారాయణ్‌దత్ కేసు, తనకు పెట్టిన టెస్టా?” ఒక మహామాంత్రికుడ్ని చూస్తున్నట్టుగా చూసింది ఆయనవైపు నిశాంత.

“దట్స్ సింపుల్ బేబీ! బిజినెస్......బిజినెస్  పార్ట్నర్స్......ఒకర్నొకరు టెస్టో చేసుకోవడం. నేచురల్ .......నేను నిన్ను చేరదీసింది కూడా అందుకే”నెమ్మదిగా చెప్పాడు దేశ్‌ముఖ్.

“అందులో మీకెన్ని కోట్లు లాభం వస్తుంది?” అలా అడుగుతున్న నిశాంతవైపు, కుందేలు వైపు చూసిన పులిలా చూశాడు ఆయన.

“ఇన్‌పర్టిక్యులర్ బిజినెస్ డీల్, యూడోన్ట్ టేక్ డెసిషన్స్ అన్ ద బేసిస్ ఆఫ్ విన్ సమ్ ఆర్ లూజ్ సమ్.”

"రిస్క్ వున్న బిజినెస్ ప్రాఫిట్ వుండదా?"